ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 19.01.2026 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. స్విట్జర్లాండ్ లోని డావోస్‌లో ఈరోజు ప్రపంచ ఆర్థిక సదస్సు ప్రారంభం కానుంది. పలువురు కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, ప్రహ్లాద్ జోషి, రామ్మోహన్ నాయుడు, తదితరులు ఈ సమావేశాల్లో పాల్గొననున్నారు.

2. వికసిత్ భారత్ జి రామ్ జి చట్టంపై కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆరోపించారు.

3. భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్ష పదవి ఎన్నికకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ ఈరోజు జరుగుతుంది.

4. జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో నిన్న సాయంత్రం భద్రతా దళాలకు , ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఎనిమిది మంది సైనికులు గాయపడ్డారు.

**WORLD ECONOMIC FORUM**

స్విట్జర్లాండ్ లోని డావోస్‌లో ఈరోజు ప్రపంచ ఆర్థిక సదస్సు ప్రారంభం కానుంది. 56వ వార్షిక సమావేశానికి ప్రపంచ వ్యాప్తంగా 3 వేల మందికి పైగా ప్రముఖ నాయకులు హాజరవుతున్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ చర్చా వేదికలో పాల్గొనేందుకు 100కు పైగా భారతీయ సీఈఓలు , కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రతినిధి బృందంతో కలిసి డావోస్‌కు చేరుకున్నారు. కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్ , ప్రహ్లాద్ జోషి , రామ్మోహన్ నాయుడు ,

తదితరులు ఈ సమావేశాల్లో పాల్గొనడంతో పాటు ద్వైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహిస్తారు. మహారాష్ట్ర , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ , మధ్యప్రదేశ్, అస్సాం, జార్ఖండ్ , కర్ణాటక , ఉత్తరప్రదేశ్, కేరళ, రాష్ట్రాల పావిలియన్లు కూడా ఏర్పాటు చేశారు.

**NSD**

## AP CM - DAVOS

ప్రపంచ ఆర్థిక సదస్సు వార్షిక సమావేశంలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగు రోజుల పర్యటన నిమిత్తం దావోస్ బయలుదేరి వెళ్లారు. ఆయనతో పాటు మంత్రులు నారా లోకేష్ , టి.జి. భరత్, ఉన్నతాధికారుల బృందం ఉన్నారు. ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించడం , ఆర్థిక భాగస్వామ్యాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతుంది.

NSD

## CHOUHAN - G RAM G

వికసిత్ భారత్ జి రామ్ జి చట్టంపై కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆరోపించారు. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి... కాంగ్రెస్ పార్టీ తన ఆలోచనలను , సిద్ధాంతాలను, ఆదర్శాలను పూర్తిగా గాలికి వదిలేసిందని, ఆ పార్టీకి దేశ అభివృద్ధిపై కానీ, పేదల సంక్షేమంపై కానీ ఎటువంటి శ్రద్ధ లేదని అన్నారు. కొత్త చట్టం ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి గతంలో ఉన్న 100 రోజుల ఉపాధిని 125 రోజులకు పెంచుతూ ప్రభుత్వం హామీ ఇస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కృషితో దేశంలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుండి విముక్తి పొందారని మంత్రి పేర్కొన్నారు. 'వికసిత్ భారత్ జి రామ్ జి ' చట్టంలో ఎస్సీ , ఎస్టీ, మహిళలు, దివ్యాంగులు, పేదలకు అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చార ని, నిర్ణీత సమయంలోగా పని కల్పించలేకపోతే, కొత్త చట్టం ప్రకారం నిరుద్యోగ భృతి ఇచ్చే నిబంధన కూడా ఉందని మంత్రి చెప్పారు.

బైట్ ... శివరాజ్ సింగ్ చౌహాన్

NSD

## POLAND DY PM - INDIA VISIT

పోలాండ్ ఉప ప్రధానమంత్రి , విదేశాంగ మంత్రి రాడోస్లావ్ సికోర్స్ కీ ఈరోజు న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌తో సమావేశమవుతారు . భారత్, పోలాండ్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం పైన సికోర్స్ కీ ప్రధానంగా దృష్టి సారించారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. సికోర్స్ కీ - ప్రస్తుతం మూడు రోజుల పర్యటన నిమిత్తం మన దేశంలో ఉన్నారు.

NSD

## UAE PREZ - INDIA VISIT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆహ్వానం మేరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ ఈరోజు భారత్ పర్యటనకు రానున్నారు. ఈ పర్యటన ద్వారా భారత్–యూఏఈ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అవకాశముండటంతో పాటు , పరస్పర ఆసక్తికి సంబంధించిన ప్రాంతీయ , అంతర్జాతీయ అంశాలపై ఇరు వురు నాయకులు అభిప్రాయాలను పంచుకుం టారు. యూఏఈ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత భారత్ లో పర్యటించడం ఇది మూడోసారి. వాణిజ్యం , పెట్టుబడులు, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారాన్ని విస్తరించాలనే లక్ష్యంతో ఈ పర్యటన జరుగుతోంది. పశ్చిమ ఆసియాలో జరుగుతున్న పరిణామాలను గురించి చర్చిస్తారు.

**NSD**

### ALL INDIA PRESIDING OFFICERS CONFERENCE

ఉత్తరప్రదేశ్ విధానసభ వేదికగా 86వ అఖిల భారత ప్రిసైడింగ్ అధికారుల సదస్సు ఈరోజు ప్రారంభమవుతుంది. ఈ సదస్సులో ప్రిసైడింగ్ అధికారులు (స్పీకర్లు) , కార్యదర్శులు, విశిష్ట ప్రతినిధులు శాసనసభల పనితీరు , పార్లమెంటరీ సంప్రదాయాలు , సభా నిర్వహణ , సుపరిపాలన, ప్రస్తుత శాసన సంబంధిత అంశాలపై విస్తృతంగా చర్చి స్తారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఉత్తరప్రదేశ్ శాసనసభ స్పీకర్ సతీష్ మహానా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ప్రతిపక్ష నేత మాతా ప్రసాద్ పాండే ఈ సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తారు.

NSD

## BJP-PRESIDENT ELECTION

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్ష ఎన్నికకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ఈరోజు

జరుగుతుంది. పార్టీ జాతీయ రిటర్నింగ్ అధికారి, ఎంపీ కె. లక్ష్మణ్ విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం , మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. మొత్తం ఎన్నికల ప్రక్రియ న్యూఢిల్లీ లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించబడుతుంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం , నామినేషన్ పత్రాల పరిశీలన సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు జరుగుతుంది. అనంతరం నామినేషన్ల ఉపసంహరణ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. నామినేషన్ ప్రక్రియ పూర్తైన తర్వాత అవసరమైతే రేపు పోలింగ్ నిర్వహి స్తారు. అదే రోజున బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడి పేరును అధికారికంగా ప్రకటిస్తారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిని పార్టీ జాతీయ కౌన్సిల్ , రాష్ట్ర కౌన్సిళ్ల ప్రతినిధులతో కూడిన ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా ఎన్నుకుంటారు.

**NSD**

## PM - RAISING DAY

ఈరోజు జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్షోభ సమయాల్లో ఎంతో నైపుణ్యంతో , దృఢ సంకల్పంతో నిలబడే NDRF మహిళా, పురుష సిబ్బందికి దేశం తరపున కృతజ్ఞతలు తెలిపుతున్నట్లు సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా NDRF సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు దేశానికి బలమైన వెన్నుదన్నుగా NDRF నిలిచిందని సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. ఇతరుల ప్రాణ రక్షణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులకు అమిత్ షా నివాళులర్పించారు.

NSD

## PM - PARBATI GIRI

ఒడిశాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు పర్బతి గిరి - శత జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆమెకు నివాళులర్పించారు. బ్రిటిష్ వలస పాలనను అంతం చేయడంలో ఆమె చేసిన కృషి ఎంతో ప్రశంసనీయమన్నారు. సమాజ సేవ పట్ల ఆమెకు

ఉన్న తపన, ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ , మహిళా సాధికారత, సంస్కృతి వంటి రంగాలలో ఆమె చేసిన కృషి ఎంతో విశిష్టమైనదని మోదీ పేర్కొన్నారు.

బైట్ ... ప్రధానమంత్రి

NSD

**J&K-ENCOUNTER**

జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో నిన్న సాయంత్రం భద్రతా దళాలకు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఎనిమిది మంది సైనికులు గాయపడ్డారు. జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతం చట్రూ లో ఈ ఘటన చోటుచేసుకుంది. గాయపడిన ఎనిమిది మంది సైనికులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఎక్కువ మంది ఉగ్రవాదులు విసిరిన గ్రెనేడ్ పేలుడు ధాటికి గాయ పడ్డారు. జమ్మూ కాశ్మీర్ పోలీసులు , సైన్యం సంయుక్తంగా చేపట్టిన గాలింపు చర్యల్లో భాగంగా , చట్రూలోని 'సోన్నార్' ప్రాంతంలో ఉగ్రవాదులు తారసపడ్డారు. పాకిస్థాన్ కు చెందిన జైషే మహ్మద్ సంస్థకు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. చీకటి, భౌగోళిక పరిస్థితుల కారణంగా నిన్న రాత్రి నిలిపివేసిన గాలింపు చర్యలను, ఈరోజు ఉదయం తెల్లవారుజాము నుండే భద్రతా దళాలు మళ్లీ ప్రారంభించాయి.

NSD

**REV. PAK-FIRE**

పాకిస్థాన్, కరాచీ లోని గుల్ ప్లాజా షాపింగ్ మాల్‌లో నిన్న సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో మృతుల సంఖ్య 14కు పెరిగింది. ఘటనా స్థలంలో సహాయక బృందాలు మరో ఎనిమిది మృతదేహాలను వెలికితీయడంతో మరణాల సంఖ్య పెరిగినట్లు అధికారులు తెలిపారు. కనబడకుండా పోయిన మరో 70 మందికి పైగా వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. శిథిలాలను తొలగించేందుకు, మంటలను పూర్తిగా ఆర్పేందుకు భద్రతా దళాలు శ్రమిస్తున్నాయి. సహాయక చర్యల్లో జాప్యం జరగడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

NSD

**SHUKLA MP-II 19.01.2026**

**WORLD ECONOMIC FORUM**

World Economic Forum will begin at Davos in Switzerland today. More than 3,000 global leaders are attending the 56th annual meeting.

Over 100 Indian CEOs are in the Swiss town, along with a large government delegation to take part in the five day talkfest. Union Ministers, including Ashwini Vaishnaw, Pralhad Joshi and K Rammohan Naidu, are expected to participate and also hold bilateral meetings, while Chief Ministers of Maharashtra, Andhra Pradesh, Madhya Pradesh, Assam and Jharkhand will showcase their respective states for prospective investors. There are pavilions of various state governments as well, including Karnataka, Uttar Pradesh, Kerala and Telangana.

**CB/PTI/0506**

**SHUKLA::CR MP-I 19.01.2026**

**AP CM - DAVOS**

Andhra Pradesh Chief Minister N.Chandrababu Naidu has left on a four-day visit to Davos to attend the World Economic Forum annual meeting. He is accompanied by Ministers Nara Lokesh and T.G. Bharat and senior officials. The visit is aimed at attracting global investments and strengthening economic partnerships.

During the visit, the Chief Minister will take part in 36 engagements. These include three inter-governmental meetings, 16 one-on-one meetings with global CEOs, several roundtables, panel discussions and plenary sessions. He will also interact with members of the Telugu diaspora. The visit is expected to project the state as a preferred global investment destination.

**ALLU MURALI/VIJAYAWADA/MAIL/0725**

**SHUKLA DP-I 19.01.2026**

**PM - RAISING DAY**

Prime Minister Narendra Modi has extended his wishes on the occasion of Raising Day of the National Disaster Response Force (NDRF) today. In a social media post, Mr Modi said that the country extends deepest appreciation to the men and women whose professionalism and resolve stand tall in moments of crisis. The Prime Minister added that when a calamity strikes the NDRF personnel work tirelessly to protect lives, provide relief and restore hope under the most challenging circumstances. Mr Modi further said that the skills and sense of duty of NDRF personnel exemplify the highest standards of service. He also highlighted that over

the years, the NDRF has emerged as a benchmark in disaster preparedness and response, earning much respect internationally.

**SAMARTH/0907 HRS**

**SHUKLA MP-I 19.01.2026**
**SHAH - RAISING DAY**

Home Minister Amit Shah has extended greetings to personnel of National Disaster Response Force (NDRF) on Raising Day today. In a social media post, Mr Shah said that the NDRF has become the pillar of trust the nation relies on during calamities. The Minister added that the response force plays a significant role in realizing the government's resolve to build a disaster-resilient country. He further saluted the martyrs who sacrificed themselves for the safety of others.

**SAMARTH/0800**

**SHUKLA MP-I 19.01.2026**
**POLAND DY PM - INDIA VISIT**

Deputy Prime Minister and Foreign Affairs Minister of Poland Radoslaw Sikorski will meet External Affairs Minister Dr S Jaishankar in New Delhi today. In a social media post, External Affairs Ministry Spokesperson Randhir Jaiswal said that the engagements of Mr Sikorski are focused on furthering the strategic partnership between India and Poland. Mr Sikorski is on a three-day visit to India.

**SAMARTH/0721**

**SHUKLA::CR MP-I 19.01.2026**
**J&K-ENCOUNTER**

In Jammu and Kashmir, eight soldiers of the Army were injured in a gunfight with terrorists in a remote forested area in the upper reaches of Kishtwar district yesterday evening. The injured soldiers were evacuated to the hospital. Most of them suffered splinter injuries in the grenade blast. The intense exchange of fire between the two sides lasted several hours before the guns fell silent.

A massive search operation is on to track and neutralise the terrorists. Reinforcements have been deployed to strengthen the cordon

and neutralise the terrorists. The operation, which the Army's Jammu-based White Knight Corps has named 'Operation Trashi-I', began around noon. In a post on X, the White Knight Corps said the security forces came in contact with the terrorists in the general area Sonnar, in Chatroo, during a search operation conducted as part of ongoing joint counter-terror exercises along with J&K Police. Operations remain underway with additional forces inducted to reinforce the cordon, supported by close coordination with civil administration and security agencies," the Army said, commending the troops for their exceptional professionalism and resolve while responding to hostile fire under challenging terrain and conditions. One of the search teams came across a group of two to three foreign terrorists allegedly belonging to Pakistan based Jaish-e-Mohammad (JeM), who fired indiscriminately and also lobbed a few grenades in an attempt to break the cordon. The troops retaliated and reinforcements from Army, CRPF and Police were rushed to further tighten the cordon. Advanced surveillance equipment, including drones, and sniffer dogs have been deployed to speed up the operation.

**N.GULSHAN RAINA/ JAMMU/ MAIL/0715**

**ALL INDIA PRESIDING OFFICERS CONFERENCE**

The 86th All India Presiding Officers Conference will begin at Uttar Pradesh Vidhan Sabha in Lucknow today. Lok Sabha Speaker Om Birla will address the inaugural session. During the conference, the presiding officers, secretaries and distinguished representatives will hold a wide-ranging discussion on legislative procedures, parliamentary traditions, the conduct of the House, good governance, and current legislative issues. Speaker of the Uttar Pradesh Legislative Assembly, Satish Mahana will deliver the Welcome Address. Deputy Chairman of Rajya Sabha, Harivansh, and Leader of Opposition in Uttar Pradesh Legislative Assembly, Mata Prasad Pandey, will also address the distinguished gathering on the occasion.

**GAURAV DP-I 19.01.2026**

**REV CHOUHAN - G RAM G**

Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan has accused the Congress party of misleading the people of the country on the Viksit Bharat G RAM G Act. Addressing a press conference in New Delhi

today, Mr Chouhan said, under MGNREGA, the rights given by Congress existed only on paper. He said, Congress has abandoned its ideas, ideology, and ideals and has nothing to do with the country's development or the welfare of the poor.

**Mr Chouhan** said, the act guarantees at least 125 days of wage employment to every rural household from the earlier 100 days of employment. The Minister said, ten crore of assets were created under MGNREGA, of which 8.5 crore have been created under the leadership of Prime Minister Narendra Modi. Mr Chouhan said 25 crore people have been lifted out of poverty under the Modi government.

(**Byte -Shivraj Singh Chouhan)**

The Minister said, priorities have been given to SC, ST, women, disabled, and the poor in the Viksit Bharat G RAM G Act. Mr Chouhan also highlighted that there is a provision for unemployment allowance in the new act, if work is not provided within the stipulated time.

**<><>BHANU/PHONE/DIPENDRA/1154 HRS**

**GAURAV DP-I 19.01.2026**

**PM - PARBATI GIRI**

Prime Minister Narendra Modi today paid homage to freedom fighter Parbati Giri of Odisha on her birth centenary. In a social media post, Mr Modi said that she played a commendable role in the movement to end colonial rule. He said, Parbati Giri's passion for community service and work in sectors like healthcare, women's empowerment and culture is noteworthy. Last month, in his Mann Ki Baat programme on Akashvani, Prime Minister Modi had said that Parbati Giri participated in the Quit India Movement at the age of 16 and her inspiring life will continue to guide every generation.

(**Byte - Narendra Modi)**

**<><>DIPENDRA/1058**

**GAURAV DP-II**

**19.01.2026**

**REV. PAK-FIRE**

**In Pakistan, the death toll in the Gul Plaza shopping mall fire in Karachi climbed to 14 after the rescuers found eight more bodies from the site. The search for over 70 missing people is still underway.** Rescue officials said teams also recovered mortal remains of

three people, including a child, during the operation, following which they were shifted to the Civil Hospital. Rescue officials said efforts were continuing to remove debris and fully extinguish the fire. **People have slammed the Sindh government and the Karachi Mayor for the delay in the action.**

**NEELAM/ANI/1156 HRS**